PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసేవ

జాతీయ తెలుగుదినపత్రిక

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 01 | బుధవారం 01, ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## ప్రజాస్వామ్యంలో సర్పంచులది కీలక పాత్ర

**- ఎంపీ అవినాష్ రెడ్డి**

మైదుకూరు, మార్చి 31 : ప్రజాస్వామ్యంలో సర్పంచుల పాత్ర కీలకమైందిని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎస్ఎస్సి ఆర్ కళ్యాణ మండపంలో వైఎస్ఆర్సిపి సర్పంచులకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు .ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచులు ప్రజలకు అందించిన సేవలు అమోఘం అని,ప్రజాస్వామ్యంలో అత్యంత బాధ్యత కలిగిన పదవి సర్పంచ్ పదవిని ప్రజల కష్టాన్ని బాధ్యతగా భావించి సేవ అందించేది సర్పంచ్ అన్నారు.

## భూసమస్యల పరిష్కారంలో నాణ్యత పెంచి ప్రజా సంతృప్తిని మెరుగుపరచాలి

**– జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

నంద్యాల,మార్చి 31:జిల్లాలో భూసంబంధిత సమస్యలను నాణ్యతతో, పారదర్శకంగా పరిష్కరించి ప్రజల సంతృప్తి స్థాయిని పెంపొందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్హో జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అమరావతిలోని భూపరిపాలన ప్రధాన కార్యాలయం నుంచి భూపరిపాలన ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భూసంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు.



## బలిజ పల్లె గంగమ్మ తల్లి అమ్మవారి జాతర తేదీ ఇంకా ఖరారు కాలేదు

రాజంపేట,(ప్రజా సీమ): బలిజపల్లి గంగమ్మతల్లి అమ్మవారి జాతర తేదీ ఇంకా ఖరారు కాలేదని నిర్వాహకులు తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు కేవలం కల్పితమేనని తేదీ ఖరారు గానే తాము ప్రజలకు తెలియజేస్తామని భక్తులు ఎవరు అపోహలకు గురికా వద్దని తెలిపారు.

### నూతన డిఆర్ఓ ను మర్యాదపూర్వకంగా

## కలిసిన డీసీసీబి చైర్మన్



కడప పట్టణం (ప్రజా సీమ) :కడప జిల్లా నూతన డీఆర్ఓ భాద్యతలు స్వీకరించిన కోసిగి మల్లికార్జునుడు(జిల్లా రెవెన్యూ అధికారి)ని మర్యాద పూర్వకంగా ఉమ్మడి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి కలిశారు. కడప కలెక్టర్ ఆఫీసు నందు కడప జిల్లా డిఆర్ఓ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువలతో ఉమ్మడి కడపజిల్లా డిసిసిబి చైర్మన్ సత్కరించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన ఈ సందర్భంగా విన్నవించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, చెరుకూరి రవికుమార్, అరవ శ్రీనివాసులురెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ , డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకట సుబ్బయ్య,పాలకొండు రాజశేఖర్ రెడ్డి,పోతిరెడ్డి రెడ్డయ్య, చంద్రగిరి ప్రహ్లాద్ రెడ్డి, కల్లూరి దుగ్గిరెడ్డి, పామూరి బాలి రెడ్డి,మాచుపల్లి కృష్ణారెడ్డి, ఉప్పతి సుబ్బా రెడ్డి,అందురు వెంకట సుబ్బా రెడ్డి, కోటపాటి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో వ్యవసాయ రుణాలు అందించి ఆదుకోండి

### - ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి



రామాపురం,(ప్రజా సీమ) :రాబోయే ఖరీఫ్ సీజన్ దృష్టిలో పెట్టుకొని బ్యాంకుల అధికారులు రైతులకు సకాలంలో వ్యవసాయ రుణాలను అందించి ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి బ్యాంక్ అధికారులను కోరారు.మంగళవారం అయన రాయచోటి నియోజకవర్గ పరిధిలోని రామాపురం మండల గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నుంచి రైతులకు బ్యాంకులలో క్రాప్ లోన్ల రెన్యువల్ కార్యక్రమం కొనసాగిస్తున్నారని,గతంలో ఇచ్చిన రుణం వరకే రెన్యువల్ చేస్తున్నారా లేక ప్రభుత్వాలు చెప్పిన విధంగా అమౌంట్ పెంచి చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.అయితే క్రాప్ లోన్ల రెన్యువల్ కోసం వన్ బి కావాలని బ్యాంక్ అధికారులు అడుగుతున్నారని,అందులో ఒరిజినల్ వన్ బి కావాలా లేక నార్మల్ గా వచ్చిన వన్ బి సరిపోతుందని అనే విషయంపై ఆరా తీశారు.దీనిపై స్పందించిన బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ ఒరిజినల్ వన్ బి తెస్తే అమౌంట్ పెంచి రెన్యువల్ చేస్తామని,మామూలుగా వచ్చిన వన్ బీ లకు మాత్రమే వడ్డీ కట్టి రెన్యువల్ చేస్తామని మేనేజర్ చెప్పారన్నారు.అలాగే ఏప్రిల్ 15 వ తేదీలోగా ఆదేశాలు వస్తాయని,వచ్చిన ఆదేశాల ప్రకారం చేస్తామని మేనేజర్ చెప్పారన్నారు.కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పే విధంగా ఎకరాకు రూ.50 వేలు చేయాలని,ఇన్సూరెన్స్ కూడా వచ్చే విధంగా చూడాలని రైతు సంఘం గా డిమాండ్ చేశారు.అలాగే ఇన్సూరెన్స్ డబ్బులు పావలా వడ్డీ వచ్చే విధంగా చేయాలని మేనేజర్ తో చర్చించడంతో మేనేజర్ సానుకూలంగా స్పందించి ఏప్రిల్ 15 లోగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రైతుకు మేలు చేసే విధంగా చేస్తామని మేనేజర్ చెప్పారన్నారు.

### నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన

## యువ నాయకుడు సాయికుమార్ రెడ్డి





పెనగలూరు (ప్రజా సీమ) : మంగళవారం నాడు విజయవాడ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు ఐ.టి,విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలానికి చెందిన యువనాయకుడు ఎంజర్ల సాయికుమార్ రెడ్డి ఈ సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగులూరు మండలానికి సంబంధించిన ప్రజలు మరియు తెలుగుదేశం పార్టీ కష్ట కాలంలో పనిచేసిన కార్యకర్తలు మరియు మండలంలో వివిధ హోదాలో ఉన్న నాయకుల సమస్యల పై పలు విషయాల గురించి వివరించడం జరిగినది అని అందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు ఐ.టీ,విద్యాశాఖ మంత్రి సానుకూలంగా స్పందించారని ఆయన తెలియజేశారు.

### సర్పంచ్ పదవీకాలం ముగింపు నేపథ్యంలో

# సేవలు కొనసాగించాలి

### - ఎంపీపీ ముద్దా వెంకటసుబ్బారెడ్డి




పుల్లంపేట,(ప్రజా సీమ) : పుల్లంపేట మండలంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మండల ఎంపీపీ ముద్దా వెంకటసుబ్బారెడ్డి కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ సర్పంచ్‌ల పదవీకాలం ఏప్రిల్ 2న ముగియనున్నప్పటికీ, ప్రజలకు వారి అవసరం కొనసాగుతూనే ఉంటుందని పేర్కొన్నారు. పదవి ముగిసినా గ్రామ అభివృద్ధి, ప్రజా సేవలలో ముందుండి సహకరించాలని సర్పంచ్‌లను కోరారు. రాబోయే వేసవికాలంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉండే అవకాశముందని, ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజల అవసరాలు తీర్చాలని ఆయన స్పష్టం చేశారు. ఇదే సందర్భంగా ఎమ్మార్వో సమావేశానికి హాజరు కాకపోవడాన్ని ఎంపీపీ తీవ్రంగా తప్పుపట్టారు. మండలంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ బాధ్యతగల అధికారి గైర్హాజరు కావడం దురదృష్టకరమని అన్నారు. అలాగే ఇరిగేషన్ శాఖ పనులపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. అనుమతులు లేకుండా పనులు చేపట్టి ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతున్నాయని ఆరోపించారు. చెరువుల నుంచి అనధికారికంగా మట్టి తరలింపులు జరుగుతున్నాయని, దీనిపై అధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కడప--చెన్నై ప్రధాన రహదారిపై ప్రమాద సంకేతాలు

### - సీతారాంపేట వద్ద బ్రిడ్జి దుస్థితి





పుల్లంపేట,(ప్రజా సీమ) : కడప--చెన్నై ప్రధాన రహదారిపై పుల్లంపేట మండలం సీతారాంపేట సమీపంలో పుల్లంగేరు నది పై నిర్మించిన బ్రిడ్జి తీవ్ర దెబ్బతిన్న స్థితిలో ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ బ్రిడ్జి తిరుపతి--చెన్నై రాకపోకలకు కీలక మార్గంగా ఉండటంతో, దీనిలో ఏర్పడిన పగుళ్లు, లోతైన గ్యాప్‌లు వాహనదారులకు ప్రమాద సంకేతాలుగా మారాయి. ప్రస్తుతం బ్రిడ్జిపై భారీగా పగుళ్లు ఏర్పడి, సేఫ్టీ రబ్బర్ పూర్తిగా దెబ్బతిని లోపల కడ్డీలు బయటకు కనిపిస్తున్నాయి. వాహనాలు వెళ్లే సమయంలో బ్రిడ్జి కంపించడంతో పాటు తీవ్ర శబ్దాలు వినిపిస్తున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో భారీ వాహనాలు వెళ్లేటప్పుడు పరిస్థితి మరింత భయానకంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ బ్రిడ్జి కూలిపోతే తిరుపతి--చెన్నై రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడమే కాకుండా, భారీ ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే బ్రిడ్జి రెండు వైపులా గుంతలు ఏర్పడుతున్నాయని, ట్రాఫిక్ పెరగడం వల్ల ప్రమాదాల ముప్పు మరింత పెరిగిందని తెలిపారు. ప్రజలు, వాహనదారులు వెంటనే స్పందించి బ్రిడ్జికి తగిన మరమ్మతులు చేపట్టాలని ప్రమాదం సంభవించే ముందే చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

## ఒంటిమిట్టలో అలరించిన మాధవరం చిన్నారుల భగవద్గీత పారాయణం




సిద్దవటం(ప్రజా సీమ) ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు కనులపండువగా సాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఒంటిమిట్టలోని కళా వేదికపై ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. సిద్ధవటం మండలం, మాధవరం-1 గ్రామానికి చెందిన దాదాపు 35మంది చిన్నారులు ప్రదర్శించిన భగవద్గీత పారాయణం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.వందలాది మంది భక్తజనం మధ్య, చిన్నారులు ఎంతో స్పష్టమైన ఉచ్చారణతో శ్లోకాలను ఆలపిస్తుంటే కళా ప్రాంగణమంతా భక్తిభావంతో పులకించిపోయింది. చిన్న వయసులోనే భగవద్గీతపై పట్టు సాధించి, ఇంతటి గొప్ప వేదికపై ప్రదర్శన ఇచ్చిన చిన్నారులను టీటీడీ అధికారులు మరియు భక్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ ప్రదర్శన ఆధ్యాత్మిక సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఒక మంచి ప్రయత్నమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాధవరం-1 గ్రామానికి చెందిన పలువురు గీతా పారాయణ నిర్వాహకులు పాల్గొన్నారు.



### మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కాన్వాయ్‌కి

## తృటిలో తప్పిన పెనుప్రమాదం

ఏపీ బ్యూరో, (ప్రజా సీమ) : తిరుపతి--బెంగళూరు జాతీయ రహదారిపై మదనపల్లి పట్టణంలోని ఎస్టేట్ కరెంట్ ఆఫీస్ సమీపంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కాన్వాయ్‌లో ప్రమాదం చోటుచేసుకుంది. కాన్వాయ్‌లో ఉన్న మూడు కార్లు ఒకదానికొకటి ఢీకొనడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటనలో మూడు వాహనాలు దెబ్బతిన్నప్పటికీ, ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. కాన్వాయ్‌లో ఉన్న మదనపల్లి నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు, వైసీపీ మదనపల్లి రూరల్ మండల పార్టీ పరిశీలకుడు హర్షవర్ధన్ రెడ్డి ప్రయాణిస్తున్న ఫార్చ్యూనర్ వాహనం కూడా తీవ్రంగా దెబ్బతింది.

## రైల్వేకోడూరు గ్రామపంచాయతీ ప్రతినిధులకు ఘన వీడ్కోలు



రైల్వేకోడూరు నేటి పత్రిక ప్రజాసీమ ప్రతినిధి : రైల్వేకోడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఐదు సంవత్సరాల పదవీకాలం పూర్తి కావడంతో గంగమ్మ తల్లి బత్యాల భవనంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పోతురాజు నవీన్ కుమార్ మరియు నార్జాల హేమరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బుడిగి శివయ్యతో పాటు వార్డు సభ్యుడైన పోతురాజు నవీన్ కుమార్ మరియు నార్జాల హేమరాజ్ గారిని సత్కరించారు. గ్రామ అభివృద్ధికి వారు చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు ప్రశంసించారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ హెచ్ డి ఎస్ సభ్యులు అంకిపల్లె భువనేశ్వర్, వార్డు ఇంచార్జ్ మారెళ్ళ రామకృష్ణ యువ నాయకులు పోతురాజు సుమన్ కుమార్, మధు, మరియు సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## సీజ్ చేసిన టపాసులు ప్రమాదవశాత్తు పేలాయి

### - మెరుగైన చికిత్స కోసం ముగ్గురిని విజయవాడ తరలించాము

### - మీడియాకు వివరాలు వెల్లడించిన ఎస్పీ విద్యాసాగర్ నాయుడు


ఏపీ బ్యూరో,(ప్రజా సీమ) : గతేడాది అక్టోబరు నెలలో అక్రమంగా టపాసులు నిల్వ ఉంచిన వారి దగ్గర నుంచి వాటిని స్వాధీనం చేసుకున్నామని, వాటిని మంగళవారం కోర్టులో సబ్మిట్ చేయటానికి పోలీస్ స్టేషన్ నుంచి బయటకు తీసిన క్రమంలో పేలినట్లు జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు తెలిపారు. మంగళవారం చల్లపల్లి పోలీస్ స్టేషన్లో టపాసులు పేలి ఐదుగురికి గాయాలు కావటంతో సంఘటనా ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సీజ్ చేసిన టపాసులను కోర్టులో సబ్మిట్ చేసే క్రమంలో కోర్టు కానిస్టేబుల్ అబ్దుల్లా, డ్రైవర్ నాగరాజుకు తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. అదేవిధంగా ఎస్ఐ దుర్గాంజనేయులుకు స్వల్ప గాయాలు కాగా, ముగ్గురిని విజయవాడ ఆసుపత్రికి తరలించామని తెలిపారు. చల్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కానిస్టేబుల్ పార్వతీ, హెడ్ కానిస్టేబుల్ తేజ చికిత్స పొందుతున్నారని,వారి ఆరోగ్య పరిస్థితి నిలకడ గానే ఉందని తెలిపారు. సీజ్ చేసిన టపాకాయలు స్టేషన్ కు దూరంగా ఉంచటం జరిగిందని, కోర్టు ఆర్డర్స్ రావటంతో వాటిని కోర్టులో సబ్మిట్ చేయటానికి తీసిన క్రమంలో ఈ ఘటన జరిగినట్లు ప్రాదమికంగా నిర్ధారించటం జరిగిందన్నారు. రాష్ట్ర హోం మంత్రి వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఫోన్లో వివరాలు అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు.ఇలాంటి ఘటనలు జరుగకుండా జాగ్రత లు తీసుకుంటామని తెలిపారు.

# విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## - ప్రభుత్వ పాఠశాల లో ఎమ్మెల్యే మాధవి ఆకస్మిక తనిఖీ








కడప జిల్లా బ్యూరో (ప్రజా సీమ): విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డెప్ప గారి మాధవి స్పష్టం చేశారు. మంగళవారం కడప నగరంలోని ముత్తురాస్ పల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌ను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని' ఆమె స్వయంగా పరిశీలించారు. వంట గదిని, భోజన నాణ్యతను తనిఖీ చేసి, విద్యార్థులతో మాట్లాడి భోజనం ఎలా ఉంది, మెనూ ప్రకారం పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణను పరిశీలించిన ఆమె, విద్యార్థుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మరుగుదొడ్ల నిర్వహణ సరిగా లేకపోవడం, పరిశుభ్రత లోపించడంపై ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, తాగునీటి వసతిపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అక్కడి అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. పరిశుభ్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన పథకాలు సక్రమంగా లబ్ధిదారులకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, క్రమశిక్షణతో కూడిన విద్యను అందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆమె సూచించారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 కార్యక్రమం





సంబేపల్లి,(ప్రజా సీమ):రాయచోటి నియోజకవర్గ పరిధిలోని సంబేపల్లి మండలంలో మంగళవారం పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్-2026 కార్యక్రమాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు రేపన శివప్రసాద్ సైద్ధాంతిక పునాది కాలంశం, కార్యపద్ధతి,కార్యవిస్తారణపై బిజెపి మండల స్థాయిలో ఉన్న బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి మండల ఇంచార్జ్ డాక్టర్ పాలగిరి శ్రీనివాస కుమార్ రాజు కాలాంశం మీద శిక్షణ ఇస్తూ,వారితో బీజేపీ నాయకులు ఓసూరి కిరణ్ కాలాంశం తీసుకోవడం జరిగింది.వీరితో పాటు రాయచోటి అసెంబ్లీ కో కన్వీనర్ నిర్మల్ కుమార్ కాలాంశం ఇస్తూ కార్యకర్తలలో జోష్ నింపడం జరిగింది. మండల బిజెపి నాయకులు వెంక టేష్,మల్లికార్జున, సురేంద్రరాజు,చిన్న, జగన్,గంగరాజు, అజయ్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్.ఎస్.సి పరీక్ష మూల్యాంకనం నుండి మినహాయించాలి

## - డిఈఓకి ఎస్టియు అన్నమయ్య జిల్లా శాఖ విజ్ఞప్తి





మదనపల్లె (ప్రజా సీమ) అన్నమయ్య జిల్లా 10వ తరగతి మూల్యాంకన కేంద్రానికి దూరంగా ఉన్న మండలాల నుండి ఉపాధ్యాయులను మూల్యాంకన విధుల నుండి మినహాయించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కె.సుబ్రహ్మణ్యంకి అన్నమయ్య జిల్లా ఎస్.టి.యు అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అంకం శివారెడ్డి,పోకల మధుసూదన్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వారు డీఈఓతో మాట్లాడుతూ పదవతరగతి మూల్యాంకనం నుండి 60 సంవత్సరాల వయస్సుపైబడిన ఉపాధ్యాయులకు,చంటి బిడ్డలు ఉన్న తల్లులకు,గర్భవతులకు,దీర్ఘకాలిక వ్యాధులు కలిగిన ఉపాధ్యాయులకు,వికలాంగులకు మూల్యాంకన విధుల నుండి మినహాయించాలని కోరారు.అదేవిధంగా మూల్యాంకన కేంద్రం నందు విధులు నిర్వహించే వారికి ఏవిధమైన ఇబ్బంది లేకుండా ఫర్నిచర్,ఫ్యాన్లు,త్రాగునీరు వంటి సౌకర్యాలు అన్నింటిని సమకూర్చాలని కోరడం జరిగింది.గతంలో మూల్యాంకనం చేసినందులకు రావలసిన పెండింగ్ బకాయిలను కూడా వెంటనే ఇప్పించాలని కోరారు.జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం మదనపల్లె నందు ఉపాధ్యాయ విద్యార్థుల సమస్యల గురించి ప్రస్తావిస్తూ మనబడి నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో అర్ధాంతరంగా నిలిచిపోయిన పనులను తిరిగి మనబడి మన భవిష్యత్తు కార్యక్రమంలో,వివిధ పాఠశాలల నుండి డోనర్ యాప్ లో వచ్చిన పాఠశాల అవసరాలను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ అనురాధను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ గిరిధర్ నాయక్,సీనియర్ నాయకురాలు రజిని,జిల్లా కార్యదర్శి అశోక్,నాయకులు శ్రీనివాసులు,సంఘ నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేద్దాం

## - ఏ.వై.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఓబయ్య పిలుపు




కడప నగరం(ప్రజా సీమ) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను ఘనంగా, జయప్రదంగా నిర్వహించాలని ఏ.వై.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఓబయ్య పిలుపునిచ్చారు. కడప నగరంలోని ఐటిఐ విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఓబయ్య మాట్లాడుతూ, అంబేద్కర్ గారు సమానత్వం, సామాజిక న్యాయం, విద్య మరియు హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత అని అన్నారు. యువత అంబేద్కర్ ఆశయాలను తెలుసుకుని వాటిని ఆచరణలో పెట్టాలని సూచించారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి విద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ర్యాలీలు, సదస్సులు, సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు మరియు యువజనులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఐటిఐ విద్యార్థులు, యువజన నాయకులు మరియు ఏ.వై.ఎస్.ఎఫ్ సభ్యులు రంగనాథ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లు, బోర్లను తొలగించి చెరువును సంరక్షించాలి



చిట్వేలి (ప్రజాసీమ) : తిరుపతి జిల్లా చిట్వేల్ మండలపరిధిలోని తుమ్మకొండ వడ్డిపల్లిలోని సర్వే నెంబర్ 26 లోని ఊరకుంటను సంబంధిత రెవిన్యూ,విద్యుత్ అధికారుల సహకారంతో గ్రామస్తులు ఆక్రమించుకుని వేరే సర్వే నెంబర్లలో మంజూరైన ట్రాన్స్ఫార్మర్లు,బోర్లను ఊరకుంటలో ఏర్పాటు చేసి ఊరకుంటను ఆక్రమించారని, అక్రమణకు గురైన ఊరకుంటను సంరక్షించాలని ఆవులకుంట గంగయ్య ఫిబ్రవరి ఒకటో తేదీ చిట్వేల్ మండల తాహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. సంబంధిత రెవెన్యూ ఉన్నతాదికారులు ఆక్రమణకు గురైన ఊరకుంట సంరక్షణ పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థుడు ఆవులకుంట గంగయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవిన్యూ అధికారుల అండదండలతోనే గ్రామస్తులు ఊరకుంటను ఆక్రమించారని ఆవుల కుంట గంగయ్య వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని అక్రమణకు గురైన ఊరకుంటను సంరక్షించాలని ఆవులకుంట గంగయ్య కోరుతున్నారు.

# మిట్స్ సిఎస్ఐటీ విభాగంచే జాతీయస్థాయి టెక్నికల్ సింపోజియం









మదనపల్లె (ప్రజా సీమ) మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం వారు మంగళవారం జాతీయస్థాయిలో టెక్నికల్ సింపోసియంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కవిత సురేష్ కుమార్,ప్రిన్సిపాల్ సాఫ్ట్వేర్ ఆర్కిటెక్ట్,డైరెక్టర్,కిండ్రిల్,బెంగళూరు పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న తాజా టెక్నాలజీపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని,పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు - విద్యార్థుల సిద్ధత అనే అంశంపై అవగాహన కల్పించారు. కోడింగ్ నైపుణ్యాలతోపాటు విమర్శనాత్మక ఆలోచన,సమస్య పరిష్కరణ,బాధ్యత,అనుకూలత మరియు జట్టు సహకారం వంటి గుణాలు అవసరమన్నారు.అలాగే కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపరచుకోవడం,గ్రూప్ డిస్కషన్లలో పాల్గొనడం,ఫారెన్ ల్యాంగ్వేజ్ నేర్చుకోవడం మరియు కొత్త ఆవిష్కరణల కోసం అధ్యాపకుల మార్గదర్శకత్వం తీసుకోవాలన్నారు. విద్యార్థులు మైక్రోసాఫ్ట్ టూల్స్,క్లౌడ్ కంప్యూటింగ్ (అజూర్),ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,డేటా సైన్స్ వంటి రంగాల్లో లోతైన జ్ఞానం పొందగలుగుతారన్నారు. ప్రాజెక్టులు,హ్యాకథాన్‌ల ద్వారా ప్రాక్టికల్ అనుభవాన్ని పొందటంతోపాటు,నాయకత్వ నైపుణ్యాలు మెరుగుపడతాయన్నారు. మైక్రోసాఫ్ట్ ప్రొఫెషనల్స్ ద్వారా మెంటోరింగ్,ఇంటర్న్‌షిప్ అవకాశాలు స్టూడెంట్స్ క్లబ్ ద్వారా అందుబాటులో ఉంటాయని,విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో టెక్నాలజీ రంగంలో ఎదగడానికి మైక్రోసాఫ్ట్ స్టూడెంట్స్ క్లబ్ గొప్ప మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. ప్రతి విద్యార్థి జాబ్ కావాలంటే లెర్న్,అడాప్ట్,స్కిల్ చేంజింగ్ ఎబిలిటీ అనే మూడు క్వాలిటీలు తప్పనిసరిని ఆమె అన్నారు. ప్రాంప్ట్ కంప్యూటింగ్ స్కిల్స్ పై శ్రద్ధవహించాలన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు రూపొందించిన ది లాస్ట్ పఫ్ అనే అవగాహన షార్ట్ ఫిల్మ్‌ను విడుదల చేశారు. ఈ చిత్రం ధూమపానం మరియు మద్యపానం వల్ల కలిగే హానికర ప్రభావాలను ప్రతిబింబిస్తూ,సమాజానికి మంచి సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ దినేష్,డీన్-అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ శ్రీమంత బసు,కన్వీనర్ డాక్టర్ ఎస్.ఝాన్సీ,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

నేటిపత్రిక
PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# పి4 కార్యక్రమంలో వెలుగు సంస్థకు జిల్లాలో మొదటి స్థానం

## - మంత్రి,ఎమ్మెల్యే,కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న భాగ్యలక్ష్మీ

## - హర్షం వ్యక్తం చేసిన సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి



మదనపల్లె (ప్రజా సీమ) రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి4 కార్యక్రమంలో మదనపల్లె మండలం,కోళ్లబైలు పంచాయతీ,అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థ అన్నమయ్య జిల్లాలో మొదటి స్థానంలో నిలచింది.ఈ మేరకు సోమవారం పట్టణంలోని మయూరి కళ్యాణ మండపం నందు జరిగిన కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,ఎమ్మెల్యే షాజహాన్ బాషా చేతుల మీదుగా వెలుగు కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి మార్గదర్శి అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరాధారణకు గురైన వృద్ధులు,దివ్యాంగుల అలనా,పాలన చూస్తున్న వెలుగు సంస్థ సేవలు అమోఘమని కొనియాడారు.అనంతరం భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మార్గదర్శి అనే స్టాంపుతో ఎవ్వరికీ లభించని మొమెంటో మరియు ప్రశంసా పత్రాన్ని అందుకోవడం వెలుగు సంస్థకే గర్వకారణమన్నారు.అనంతరం వెలుగు ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ నిస్వార్ధమైన సేవా కార్యక్రమాలతో జిల్లాలో మొదటి స్థానంలో నిలవడం,మార్గదర్శి విశిష్ట అవార్డును అందుకోవడం వెనుక సిబ్బంది కృషి,దాతల సహకారం ఎంతో ఉందని కొనియాడారు.ఈ అవార్డు మా బాధ్యతను మరింత పెంచిందని,భవిష్యత్తులో దివ్యాంగులు,వృద్ధులకు నిస్వార్ధమైన సేవలు అందిస్తామని స్పష్టం చేశారు.అదేవిధంగా వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,వెలుగు సిబ్బంది సేవలను ప్రముఖులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో వెలుగు ప్రిన్సిపల్ లీనాకుమారి,వార్డెన్ స్వీటీ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో క్రిస్టియన్లకు తగిన ప్రాధాన్యతనివ్వాలి

## - టిడిపి నేత వర్ల రామయ్యకు బోనాసి జాన్ బాబు విజ్ఞప్తి

## - ప్రార్థన మందిరాల వద్ద భద్రత,పరిశుభ్రత చర్యలకు విన్నపం



మదనపల్లె (ప్రజా సీమ) తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మదనపల్లె పట్టణం 29వ వార్డు ఐటిడిపి అధ్యక్షులు,జిల్లా క్రిస్టియన్ మైనారిటీ నాయకులు మదనపల్లె శాసనసభ్యులు మహమ్మద్ షాజహాన్ బాషా ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు,పార్టీ సీనియర్ నాయకులు వర్ల రామయ్యను మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా బోనాసి జాన్ బాబు మాట్లాడుతూ త్వరలోనే తెలుగుదేశం పార్టీ నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో రాజ్యసభ సభ్యులుగా ఎన్నిక కావాలని ఆకాంక్షిస్తూ మనస్ఫూర్తిగా ముందస్తు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు.అలాగే రాష్ట్రంలో క్రైస్తవులు పవిత్రంగా భావించే గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ పండగలకు ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రతిచోట ప్రార్థన మందిరాలు వద్ద పరిసరాలు పరిశుభ్రత,పటిష్టమైన భద్రత గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిందన్నారు.అదేక్రమంలో పాస్టర్లకు గౌరవేతనం బకాయిలు విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని,ఎరుషలేము పవిత్ర యాత్రకు ఏర్పాట్లు చేయడానికి చొరవ చూపాలని కోరామన్నారు.త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో క్రైస్తవులకు అవకాశం కల్పించడంలో తగిన ప్రాధాన్యతనివ్వాలని విజ్ఞప్తి చేశామని తెలిపారు.

# స్పష్టమైన ప్రణాళిక..

## - సమిష్టి కృషితో జలధార ప్రాజెక్టు విజయవంతం

## - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ - అన్నమయ్య లాంటి కరువు ప్రాంతంలో జలధార జల సంరక్షణ చర్యలు ప్రశంసనీయం - కడ స్పెషల్ కమిషనర్ పి. ప్రశాంతి










మదనపల్లి (ప్రజా సీమ) : కరువు ప్రభావిత ప్రాంతమైన అన్నమయ్య జిల్లాలో స్పష్టమైన ప్రణాళిక, శాఖల సమన్వయం, ప్రజల భాగస్వామ్యంతో జలధార ప్రాజెక్టు విజయవంతంగా అమలవుతోందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. మంగళవారం మదనపల్లి కలెక్టర్ కార్యాలయంలో కమాండ్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కడ) స్పెషల్ కమిషనర్ పి. ప్రశాంతి ఆధ్వర్యంలో జిల్లాలో జలధార ప్రాజెక్టు అమలును అధ్యయనం చేయడానికి వచ్చిన కడ అధికారులు, జేఎన్టీయూ ప్రొఫెసర్ల బృందం కలెక్టర్‌తో సమావేశమైంది. ఈ సందర్భంగా బృందం సభ్యులు మాట్లాడుతూ, జిల్లాలో జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి సంరక్షణ, కాలువల శుద్ధి, నీటి మళ్లింపు వంటి చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించామని తెలిపారు. ఈ చర్యల వల్ల వ్యవసాయానికి నీటి లభ్యత పెరగడంతో పాటు భూగర్భ జలాల స్థాయి మెరుగుపడిందని, జలధార కార్యక్రమం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలను అమలు చేసి మంచి ఫలితాలు సాధించామని చెప్పారు. ఉపాధి హామీ పథకం ద్వారా లేబర్ బడ్జెట్‌ను నీటి సంరక్షణ పనులకు వినియోగించడం వల్ల భూగర్భ జలాలు పెరిగి పచ్చదనం, పశుగ్రాసం లభించిందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలను మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. జలధార ప్రాజెక్టు విజయాన్ని జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి కి వివరించగా, ముఖ్యమంత్రి మరియు సీఎస్ ప్రశంసలు అందుకోవడం జిల్లాకు గర్వకారణమని కలెక్టర్ పేర్కొన్నారు. కడ స్పెషల్ కమిషనర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, అన్నమయ్య జిల్లాలో జలధార ప్రాజెక్టు అమలు తీరుపై ప్రశంసలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. విజయనగరం, బాపట్ల జేఎన్టీయూ ప్రొఫెసర్లు మరియు కడ అధికారులతో కలిసి రైల్వేకోడూరు, చిట్వేలు, పుల్లంపేట, రాజంపేట, మదనపల్లి ప్రాంతాల్లో పర్యటించి అధ్యయనం చేసిన విషయాలను ప్రభుత్వానికి నివేదికగా సమర్పిస్తామని తెలిపారు. ఈ నమూనాను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు డ్వామా పీడీ వెంకటరత్నం ఆధ్వర్యంలో జలధార ప్రాజెక్టు కింద చేపట్టిన నీటి సంరక్షణ చర్యలపై ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను కలెక్టర్, కడ స్పెషల్ కమిషనర్ మరియు వారి బృందం పరిశీలించారు. ఈ సమావేశంలో జల వనరుల శాఖ ఎస్ఈ విఠల్ ప్రసాద్, డ్వామా పీడీ వెంకటరత్నం, పశుసంవర్ధక శాఖ జేడీ గుణశేఖర్ పిళ్ళైతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పదవి విరమణ

కమలాపురం, మార్చి 31: వేంపల్లి ఐటి ఐ లో అకౌంటెంట్ గా పనిచేస్తున్న విజయభాస్కర్ రావు ముముందు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు ఐటి ఐ ప్రిన్సిపాల్ ప్రసాదరావు తెలిపారు. వేంపల్లి ఐటి ఐలో41సంవత్సరాలనుండి పనిచేస్తున్న విజయ భాస్కర్ నేడు పదవి విరమణ చేయడం తో ఐటి ఐలోఅభినందన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐటి ఐ లో సిబ్బంది విద్యార్థులు అందరు పూలదండ వేసి శాలువా కప్పి మెమెంటో తో సత్కరించారు. తనకు జరిగిన సన్మానం కు విజయ భాస్కర్ కృతజ్ఞతలు తెలుపుతూ తన పదవి కాలం లో సహకరించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.సన్మాన కార్యక్రమం లో ఐటి ఐ సిబ్బంది చంద్రశేఖర్ ప్రభాకరనాయుడు ఉత్తమరెడ్డి వెంకటరెడ్డి నాగేంద్ర జయరాం లు పాల్గొన్నారు.

# బీటీ కళాశాలలో బోధన,అభ్యసన విధానాలు భేష్

## - కడప ఆర్జేడి డాక్టర్ జ్ఞానేశ్వర్ ప్రశంసలు



మదనపల్లె (ప్రజా సీమ) పట్టణంలోని స్థానిక చారిత్రాత్మక బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంగళవారం కడప ఆర్జేడి డాక్టర్ జ్ఞానేశ్వర్ సందర్శించారు.మొదట ఆయన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గన్నవరం శ్రీదేవి,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మలిగి రాఘవరెడ్డి,వాయల్పాడు ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.పెద్దప్పరాజులతో కలిసి కళాశాల ఆవరణమంతా తిరిగి తరగతి గదులు,ప్రయోగశాలు,ఇతర సౌకర్యాలను,పీఎంఉషా ప్రోగ్రాం కింద జరుగుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలించారు.లైబ్రరీ,బెసెంట్ హాల్,ఠాగూర్ రూమ్ లాంటి స్థలాలను సందర్శించి ఇలాంటి చరిత్రాత్మకమైన కళాశాలలో విద్యార్థులుగా చదువుకోవడం,ఆధ్యాపకులుగా పని చేయడం అదృష్టమని ఆయన వెల్లడించారు.అనంతరం ఆయన విద్యార్థులతో నేరుగా ఇంటరాక్షన్ జరిపి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఆ తదుపరి ఆయన కళాశాలకు చెందిన బోధనబోధనేతర సిబ్బందితో సమావేశమయ్యారు.కళాశాల మెరుగుదల కోసం,అడ్మిషన్ల పెంపుదల కోసం ఏమేమి చేయాలో సవివరంగా వివరించి చెప్పారు.కళాశాలలో జరుగుతున్న బోధన అభ్యసన కార్యక్రమాల పట్ల,అభివృద్ధి కార్యక్రమాల పట్ల సంతృప్తి వ్యక్తం చేసి సిబ్బందిని మెచ్చుకున్నారు.కళాశాల సీనియర్ అధ్యాపకురాలు డాక్టర్ శైలజ సి.ఎస్,ఐక్యుఎసి కో-ఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ దేరంగ్,ఎన్సిసి కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.చిన్నారెడ్డి ఇతర అధ్యాపకులు ఆర్జేడి పర్యటనలో క్రియాశీలకంగా వ్యవహరించారు.

# చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థకు విశిష్ట మార్గదర్శి పురస్కారం



మదనపల్లె మార్చి 31, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన పి4 మార్గదర్షి బంగారు కుటుంబం 10-24 స్వర్ణాశ్రే 2047 కార్యక్రమం లో మదనపల్లె గత 17 సంవత్సరాలుగా ఆరోగ్యం, ఆశ్రయం కల్పించడమే కాకుండా ఆనంద వృద్ధాశ్రమం ద్వారా వయో వృద్దులకు ఆశ్రయమిచ్చి మానసిక ధైర్యం కల్పిస్తున్న చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ సేవలను గుర్తించి విశిష్ట మార్గదర్శి పురస్కారాన్ని అన్నమయ్య జిల్లా మంత్రి ఇంచార్జి వర్యులు జనార్ధన రెడ్డి, మదనపల్లి శాసనసభ్యులు ఎమ్మెల్యే షాజహన్ భాషా, అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి ల చేతుల మీదుగా విశిష్ట మార్గదర్శి పురస్కారాన్ని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ కవిత రాణి కి అందజేశారు. ఈ సందర్భంగా కవితా రాణి మాట్లాడుతూ విధాత లాంటి దాతల సహాయ సహకారాల తో నేడు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థకు విశిష్ట మార్గదర్శి పురస్కారం అందిందన్నారు. ఈ సందర్భంగా విధాత లాంటి దాతలు అందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియ జేశారు. రానున్న రోజుల్లోను మరింత బాధ్యతా యుతంగా సేవలు అందించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# మే 1 కడపలో 'మేడే మహా సంకల్ప గర్జన'కు ఉద్యోగుల ఐక్య పిలుపు




ప్రొద్దుటూరు, మార్చి 31 : మే 1వ తేదీన కడప నగరంలో నిర్వహించనున్న "మేడే మహా సంకల్ప గర్జన" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీఎస్ఈఏ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో మంగళవారం ప్రొద్దుటూరులోని హోమస్‌పేటలో ఉన్న రాష్ట్ర ఉద్యోగుల సంఘ కార్యాలయంలో కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహ సాయికుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గరుడాచలం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడారు. సీపీఎస్ రద్దు మరియు ఉద్యోగుల హక్కుల సాధన కోసం మే 1న నిర్వహించే ఈ మహా సంకల్ప గర్జన అత్యంత కీలకమని వారు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఐక్యతను చాటాలని నాయకులు కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్.ఆర్. వెంకట జనార్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి. హరేంద్ర, సంఘ సభ్యులు రిజ్వాన్ అలీ, పీరయ్య, వెంకట్, చెన్నకేశవ రెడ్డి, రిటైర్డ్ పీడీ కోటా ఓబుల్ రెడ్డి, పోలు నాగేంద్ర రెడ్డి, దివాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగుల హక్కుల సాధన కోసం అందరూ ఏకతాటిపై నిలిచి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

ప్రజాసీమ
PRGI Regd. No : APTEL/26/A0819
బుధవారం 01-04-2026


# రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల సాధనకై రాజీలేని పోరాటం

**- పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ పూర్తిచేస్తే కరువుసీమకు జలసిరులు**
**- రాయలసీమ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్న సీఎం చంద్రబాబు**
**- మదనపల్లె రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి ఆరోపణలు**









మదనపల్లె (ప్రజా సీమ) కరువు పీడిత రాయలసీమ ప్రాంతానికి రాయలసీమ ఎత్తిపోతల పథకం జీవనాడి అని,రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల సాధన కోసం రాజీలేని పోరాటం చేస్తామని మాజీ మంత్రి,పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.మంగళవారం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులపై మదనపల్లె ప్యారడైజ్ ఫంక్షన్ హాల్లో మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మాజీ మంత్రి,పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ముఖ్య అతిథిగా విచ్చేశారు.మాజీ మంత్రి సాకే శైలజానాథ్,రాజంపేట ఎమ్మెల్యే,జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమరనాథరెడ్డి,తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి,మదనపల్లె నియోజకవర్గం నిస్సార్ అహమ్మద్,మాజీ ఎమ్మెల్యే దేశాయి తిప్పారెడ్డి,మదనపల్లె నియోజకవర్గ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి,రమేష్ కుమార్ రెడ్డి,నల్లారి తిమ్మారెడ్డి,పీలేరు ఇక్బల్ అహమ్మద్,ముఖ్య నేతలు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.ముందుగా నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు.ఇందులో భాగంగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ఆవశ్యకతను వివరించారు.ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన భవిష్యత్ కార్యాచరణపై సమగ్రంగా చర్చించడం జరిగింది.కూటమి ప్రభుత్వం సాగు నీరంటే పట్టింపు లేదని,వ్యవసాయం అంటే దండగ అన్న భావనలో ఉన్నారన్నారని విమర్శలు గుప్పించారు.స్వప్రయోజనాలు తప్ప రైతాంగానికి మేలు చేసే ప్రజా సమస్యలపై మాట్లాడలేని స్థితిలో ముఖ్యమంత్రి ఉన్నారని ఎద్దేవా చేశారు.రాష్ట్ర ప్రజల కోసం,కృష్ణా పరివాహక ప్రాంత ప్రయోజనాల కోసం వైఎస్సార్సీపీ తీవ్ర పోరాటం చేస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు.స్వయాన చంద్రబాబు శిష్యుడు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వారి అసెంబ్లీలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ జరగనివ్వమని చెప్పడం దారుణమన్నారు.దీనిని బట్టే ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కుమ్మక్కై ప్రాజెక్టులను ఆపేసినట్లు స్పష్టం అవుతోందన్నారు.రాయలసీమ లిఫ్ట్ వల్ల వచ్చే 22 టీఎంసీలతో ఏం లాభమని ఇరిగేషన్ మంత్రి మాట్లాడడం దారుణమన్నారు.హంద్రీ–నీవా నుంచి గాలేరు–నగరికి ఉన్న లింక్ కెనాల్ కూడా పూర్తి చేయడం లేదని విమర్శలు గుప్పించారు.పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ పూర్తయితే కరువు సీమ సస్యశ్యామలం మవుతుందని,ఇప్పటికే 90 శాతం పూర్తయిందని మిగిలిన 10 శాతం పూర్తి చేయలేక ఉన్నారని విమర్శించారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి రాయలసీమకు సాగునీరు,తాగునీరు తీసుకొచ్చారన్నారు.రాయలసీమ నిధులతో అమరావతిని అభివృద్ధి చేయాలని చంద్రబాబు చూస్తున్నారని,ఇది ఎవడబ్బ సొమ్మని ప్రశ్నించారు.తమ భవిష్యత్తు ప్రశ్నార్థకం చేసే రాయలసీమ వ్యతిరేక నిర్ణయాలను సహించబోమని,కలిసి వచ్చే పార్టీలతో పోరాటం చేస్తామని,పార్టీలకు అతీతంగా కలసి రావాలని పిలుపునిచ్చారు.ఇటువంటి విధానాలను రాయలసీమ ప్రజలు హర్షించరని,చంద్రబాబు,కూటమి ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు తప్పదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో షమీం అస్లాం,ఎస్.ఏ.కరీముల్లా,దండాల రవిచంద్రా రెడ్డి,లియాఖత్ అలీ,కనుగొండ మద్దిరెడ్డి,వరపన మనూజా రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి,మయూరి రఘునాథ్ రెడ్డి,వివిఎస్ రెడ్డి,ఆవుల మల్లికార్జున,తాజ్ బాషా (క్వాలిటీ నట్స్),మజ్జిగ కేశవ యాదవ్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,గువ్వల నాగరాజ రెడ్డి,ఈశ్వర్ నాయక్,సుగుణ ఆంజనేయులు,కొత్తపల్లె మహేష్ బాబు,నరసింహులు నాయుడు,చెన్నకృష్ణ,వినుతా భాయి,మంజుల,ధనలక్ష్మి,శారదారెడ్డి,నాగమణి పెద్దసంఖ్యలో వైయస్సార్ సిపి నాయకులు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# కురవంక సర్పంచ్ చలపతికి చెక్ పవర్ పునరుద్ధరణ

**- అన్ని రికార్డులు సక్రమమని నిర్ధారణ**
**- హర్షం వ్యక్తం చేసిన పంచాయతీ ప్రజలు**



మదనపల్లె (ప్రజా సీమ) అన్నమయ్య జిల్లా,మదనపల్లి మండలం,కురవంక గ్రామ పంచాయతీ సర్పంచ్ పసుపులేటి చలపతికి గతంలో తాత్కాలికంగా నిలిపివేసిన చెక్ డ్రాయింగ్ (చెక్ పవర్) అధికారాలను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పంచాయతీ అధికారి మంగళవారం తిరిగి పునరుద్ధరించారు.?గతంలో పంచాయతీ నిధుల వినియోగానికి సంబంధించి వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ జరిపిన సంగతి తెలిసిందే.ఈ క్రమంలో సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి నిధుల ఖర్చుకు సంబంధించిన అన్ని ఒరిజినల్ రికార్డులు,బిల్లులు మరియు వోచర్లను అధికారులకు సమర్పించారు.రికార్డుల వెరిఫికేషన్లలో 2021-22 నుండి 2024-25 వరకు ట్రాక్టర్ల అద్దె,డీజిల్ ఖర్చులు మరియు ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన అన్ని రికార్డులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు.పరిశీలనలో నిధులన్నీ నిబంధనల ప్రకారమే ఖర్చు చేసినట్లు మరియు రికార్డులన్నీ సక్రమంగా ఉన్నట్లు నిర్ధారించబడింది.రికార్డుల సమర్పణ మరియు సంతృప్తికరమైన నివేదిక నేపథ్యంలో నిలిపివేసిన చెక్ పవర్ అధికారాలను తక్షణమే పునరుద్ధరిస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.?దీనితో గ్రామ పంచాయతీలో నిలిచిపోయిన అభివృద్ధి పనులు మరియు పారిశుధ్య పనులు పుంజుకోనున్నాయి.నిబంధనల ప్రకారం పారదర్శకంగా పాలన కొనసాగిస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ పసుపులేటి చలపతి స్పష్టం చేశారు.

# వడ్డీలేని రుణాలు అమలు చేయాలి

**- ఏపిసిసి మీడియా చైర్మన్ డా.తులసిరెడ్డి**



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాల పథకాన్ని అమలు చేయాలని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం డ్వాక్రా సంఘాల మహిళలకు రూ.5 లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇచ్చేదని, దీంతో మహిళలు మహారాణులుగా జీవించారన్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక దీనిని రూ.5 నుంచి రూ.3 లక్షలకు తగ్గించిందన్నారు. 2023-24 ఆర్థిక ఏడాదిలో అవి కూడా విడుదల చేయలేదన్నారు. కూటమి పార్టీలు అధికారంలోకి వస్తే వడ్డీలేని రుణాలను పది లక్షల వరకు పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. డ్వాక్రా మహిళలు నమ్మి ఓట్లు వేశారని, అధికారంలోకి వచ్చిన కూటమి ఆ హామీని పూర్తిగా విస్మరించినట్లు వెల్లడించారు. వడ్డీభారంతో డ్వాక్రా సంఘాల

# వడ్డీలేని రుణాలు అమలు చేయాలి

**- ఏపిసిసి మీడియా చైర్మన్ డా.తులసిరెడ్డి**




వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాల పథకాన్ని అమలు చేయాలని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం డ్వాక్రా సంఘాల మహిళలకు రూ.5 లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇచ్చేదని, దీంతో మహిళలు మహారాణులుగా జీవించారన్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక దీనిని రూ.5 నుంచి రూ.3 లక్షలకు తగ్గించిందన్నారు. 2023-24 ఆర్థిక ఏడాదిలో అవి కూడా విడుదల చేయలేదన్నారు. కూటమి పార్టీలు అధికారంలోకి వస్తే వడ్డీలేని రుణాలను పది లక్షల వరకు పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. డ్వాక్రా మహిళలు నమ్మి ఓట్లు వేశారని, అధికారంలోకి వచ్చిన కూటమి ఆ హామీని పూర్తిగా విస్మరించినట్లు వెల్లడించారు. వడ్డీభారంతో డ్వాక్రా సంఘాల మహిళలు ఆర్థికంగా చితికి పోతున్నారన్నారు. వడ్డీలేని రుణాల పథకం కింద ప్రభుత్వం ఇవ్వాల్సిన వడ్డీ మొత్తాన్ని విడుదల చేయాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే బుడ్డశనిగ రైతుల ఖాతాల్లో చెల్లించాల్సిన డబ్బులు వెంటనే జమ చేయాలని కోరారు.

# పి4 కార్యక్రమంలో వెలుగు సంస్థకు అన్నమయ్య జిల్లాలో ప్రథమ స్థానం

**- మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా జ్ఞాపిక ను అందుకున్న భాగ్యలక్ష్మీ - హర్షం వ్యక్తం చేసిన సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి**






మదనపల్లె మార్చి 31,: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పి4 కార్యక్రమం లో మదనపల్లె మండలం, కోళ్లబైలు పంచాయతీ, అమ్మ చెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థ అన్నమయ్య జిల్లాలో మొదటి స్థానంలో నిలచింది. ఈ మేరకు సోమవారం పట్టణం లోని మయూరి కళ్యాణ మండపం నందు జరిగిన కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎమ్మెల్యే షాజహాన్ బాషా చేతుల మీదుగా వెలుగు కన్వీనర్ ఆర్. భాగ్యలక్ష్మి జ్ఞాపిక, ప్రశాంసా పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరాధరణకు గురైన వృద్ధులు, దివ్యాంగుల అలనా, పాలన చూస్తున్న వెలుగు సంస్థ సేవలు అమోఘమని కొని యాడారు. అనంతరం భాగ్యలక్ష్మి మాట్లా డుతూ మార్గదర్శి అనే స్టాంపుతో ఎవ్వరికీ లభించని జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందు కోవడం వెలుగు సంస్థకే గర్వకారణ మన్నారు. అనంతరం వెలుగు ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ నిస్వార్థమైన సేవా కార్యక్రమాలతో జిల్లాలో మొదటి స్థానంలో నిలవడం, మార్గదర్శి విశిష్ట అవార్డును అందు కోవడం వెనుక సిబ్బంది కృషి,దాతల సహకారం ఎంతో ఉందని కొని యాడారు. ఈ అవార్డు మా బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తు లో దివ్యాంగులు, వృద్ధులకు నిస్వార్థ మైన సేవలు మరింత మెరుగ్గా అందిస్తా మని స్పష్టం చేశారు. అదేవిధంగా వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి, వెలుగు సిబ్బంది సేవలను ప్రముఖులు కొని యాడారు. వెలుగు ప్రిన్సిపల్ లీనాకుమారి, వార్డెన్ స్వీటీ, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో వ్యవసాయ రుణాలు అందించి ఆదుకోండి

**-బ్యాంకు అధికారులను కోరిన ఎ పి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి**



కడప, చిన్నచౌక్, మార్చి-31 :రాబోయే ఖరీఫ్ సీజన్ ను దృష్టిలో పెట్టుకొని బ్యాంకు అధికారులు రైతులకు సకాలంలో వ్యవసాయ రుణాలను అందించి ఆదుకోవాలని ఎ పి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి బ్యాంక్ అధికారులను కోరారు.మంగళవారం అయన రాయచోటి నియోజకవర్గ పరిధిలోని రామాపురం మండల కేంద్రంలోని గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కు పై విషయాలతో కూడిన వినతి పత్రం సమర్పించారు.అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఏప్రిల్ నుంచి రైతులకు బ్యాంకులలో క్రాప్ లోన్ల రెన్యువల్ కార్యక్రమం కొనసాగనున్నందువల్ల,గతంలో ఇచ్చిన రుణం వరకే రెన్యువల్ చేస్తున్నారా లేక ప్రభుత్వాలు చెప్పిన విధంగా ఋణమొత్తం పెంచి చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నామని తెలిపారు.అయితే క్రాప్ లోన్లు రెన్యువల్ కోసం వన్ బి కావాలని బ్యాంక్ అధికారులు అడుగుతున్నారని,అందులో ఒరిజినల్ వన్ బి కావాలా లేక నార్మల్ గా వచ్చిన వన్ బి సరిపోతుందా అనే విషయంపై వివరాలు అడుగగా, దీనిపై స్పందించిన బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ ఒరిజినల్ వన్ బి తెస్తే అమౌంట్ పెంచి రెన్యువల్ చేస్తామని,మామూలుగా వచ్చిన వన్ బీ లకు మాత్రమే వడ్డీ కట్టి రెన్యువల్ చేస్తామని మేనేజర్ చెప్పారన్నారు.అలాగే ఏప్రిల్ 15 వ తేదీలోగా ఆదేశాలు వస్తాయని, అందులో వచ్చిన ఆదేశాల ప్రకారం చేస్తామని మేనేజర్ చెప్పారన్నారు.కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పే విధంగా ఎకరాకు రూ.50 వేలు చేయాలని,ఇన్సూరెన్స్ కూడా వచ్చే విధంగా చూడాలని రైతు సంఘం తరఫున డిమాండ్ చేసినట్లు రంగారెడ్డి తెలిపారు.అలాగే ఇన్సూరెన్స్ డబ్బులు పావలా వడ్డి వచ్చేవిధంగా చేయాలని మేనేజర్ తో చర్చించడంతో మేనేజర్ సానుకూలంగా స్పందించి ఏప్రిల్ 15 లోగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రైతుకు మేలు చేసే విధంగా చేస్తామని చెప్పారన్నారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# ఆరోగ్యం

## షాపులో కొన్న నెయ్యి ఒరిజనలా లేదా కల్తీదా? ఇలా చేస్తే ఈజీగా తెలిసిపోతుంది



మన భారతీయుల వంటగదుల్లో ఉండే అతిముఖ్యమైన పదార్థాలలో నెయ్యి ఒకటి. స్వచ్ఛత, సాంప్రదాయినికి చిహ్నంగా నెయ్యిని భావిస్తుంటారు. వంటల్లో మాత్రమే కాకుండా ఆధ్యాత్మిక సంప్రదాయాలలో,పూజలు వంటి వాటికి నెయ్యిని వాడుతుంటారు. నెయ్యి చర్మ సౌందర్యానికి కూడా ఉపయోగించబడుతుంది. ఇక నెయ్యిని ఆహారంలో తీసుకోవడం వల్ల అనేక రకాలుగా మేలు జరుగుతుంది. అనేక ప్రమాదకరమైన వ్యాధుల నుంచి కూడా నెయ్యి మనల్ని కాపాడుతుంది. ఆయుర్వేదంలో కూడా నెయ్యికి ఓ ప్రత్యేక స్థానం ఉంటది. నీటితో కలపండి మీరు కొన్న నెయ్యి నిజంగా స్వచ్ఛమైనదేనా అని అనుమానంగా ఉంటే.. చిన్న గిన్నెలో కొద్దిగా షాపు నుంచి కొన్న నెయ్యి వేయండి. అందులోనే రెండు మూడు చుక్కల నీళ్లు వేయండి. కాసేపు తర్వాత ఆ నెయ్యి నీటిలో వెంటనే కలిసిపోకుండా విడిపోయినట్లుగా అనిపించినా లేదా నీటి చుక్కలు నెయ్యి పైన తేలుతూ ఉన్నట్లు కనిపించినా అది కల్తీ నెయ్యి అని అర్థం చేసుకోవచ్చు. ఇలా జరిగిందంటే ఆ నెయ్యిలో ఖచ్చితంగా ఇతర పదార్థాలు అంటే ఆయిల్ లేదా జంతువుల కొవ్వులు కలిపి ఉండవచ్చు. అదే స్వచ్ఛమైన నెయ్యి అయి ఉంటే అందులో నీరు కలిపినప్పుడు అది వేరుగా కాకుండా,నీటితో కలిసి ఒక మృదువైన మిశ్రమంగా తయారవుతుంది. అది నీటిలో కలిసినా కూడా తన సహజమైన రూపాన్ని నిలుపుకుంటుంది. ఈ చిన్న పరీక్షతో నెయ్యి నాణ్యతను నిర్ధారించుకోవచ్చు.

రంగు మంచి స్వచ్ఛమైన నెయ్యి ఎప్పుడూ లేత బంగారు పసుపు రంగులో ఉంటుంది. ఈ రంగు చూడటానికి చాలా ఆకర్షణీయంగా,ఫ్రెష్ గా అనిపిస్తుంది. ఒకవేళ మీరు కొన్న నెయ్యి సాధారణం కంటే ఎక్కువగా తెల్లగా ఉంటే అది స్వచ్ఛమైనది కాకపోవచ్చు. అలా ఉంటే అందులో పిండి పదార్థాలు,హానికరమైన రసాయనాలు లేదా జంతువుల కొవ్వులు కలిపి ఉండవచ్చు. నకిలీ నెయ్యికి.. అసలైన,మంచి నెయ్యికి ఉండే సహజమైన బంగారు రంగు ఉండదు. కాబట్టి నెయ్యి కొనేటప్పుడు దాని రంగును జాగ్రత్తగా పరిశీలించడం చాలా చాలా ముఖ్యం. రంగును బట్టి అది స్వచ్ఛమైనదా కాదా అని కొంతవరకు గుర్తించవచ్చు.

ఫ్రిడ్జ్ లో పెట్టండి మీరు కొన్న నెయ్యి స్వచ్ఛమైనదా కాదా అని మరొక టెస్ట్ ద్వారా కూడా తెలుసుకోవచ్చు. ఒక చిన్న గిన్నెలో కొద్దిగా నెయ్యి తీసుకొని దానిని కొన్ని గంటలపాటు మీ ఫ్రిజ్‌లో పెట్టేయండి. కాసేపయ్యాక చూడండి. స్వచ్ఛమైన నెయ్యి అయితే అది గట్టిగా మారిపోతుంది. అంతేకాదు మీరు దానిని తాకితే జిడ్డుగా అనిపించకుండా ఒక గట్టి వెన్నలా ఉంటుంది. ఎలాంటి జిడ్డు మరకలు కూడా ఉండవు. స్వచ్ఛమైన నెయ్యి తన సహజమైన రూపాన్ని నిలుపుకుంటుంది. ఒకవేళ ఆ నెయ్యి ఫ్రిజ్‌లో పెట్టిన తర్వాత కూడా పూర్తిగా గట్టిపడకుండా ద్రవంగానే ఉండినా, లేదా దాని చుట్టూ జిడ్డు జిడ్డుగా అనిపించినా అది కల్తీ నెయ్యి అయ్యే అవకాశం ఉంది. అలా ఉంటే, అందులో జంతువుల కొవ్వులు లేదా తక్కువ నాణ్యత కలిగిన చౌకైన ఆయిల్స్ వంటివి కలిపి ఉండవచ్చు. ఇటువంటి పదార్థాలు నెయ్యి సహజమైన గట్టిపడే స్వభావాన్ని మార్చేస్తాయి. కాబట్టి ఇకపై మీరు నెయ్యి కొన్నప్పుడు దాని స్వచ్ఛతను పరీక్షించడానికి ఈ ఫ్రిజ్ ట్రిక్‌ను తప్పకుండా ప్రయత్నించండి.

వాసన స్వచ్ఛమైన నెయ్యిని ప్యాకెట్ ఓపెన్ లేదా బాక్స్ మూత తీసినా మీ ముక్కుపుటాలను తాకే ఆ సువాసన అద్భుతంగా ఉంటుంది. అది పాల నుండి వచ్చిన సహజమైన కొవ్వుల ప్రత్యేకమైన వాసన. ఆ సువాసనలోనే నెయ్యి స్వచ్ఛత దాగి ఉంటుంది. ఒకవేళ మీరు కొన్న నెయ్యికి ఆ మధురమైన వాసన లేకపోతే లేదా అది పుల్లగా అనిపించినా లేదా మీకు ఏదో అసహ్యకరమైన వాసన వస్తున్నట్లు అనిపించినా జాగ్రత్త వహించండి. అలా ఉంటే ఆ నెయ్యిలో వేరే నూనెలు, హానికరమైన రసాయనాలులేదా దానిని ఎక్కువ కాలం నిల్వ ఉంచడానికి వాడే ప్రిజర్వేటివ్స్ కలిపి ఉండవచ్చు. ఇటువంటి కల్తీలు నెయ్యి సహజమైన సువాసనను పూర్తిగా మార్చివేస్తాయి. కాబట్టి నెయ్యి కొనేటప్పుడు దాని సువాసనను తప్పకుండా పరిశీలించండి.

## కోటీశ్వరులు కూడా కక్కుర్తి పడి తినే రెసిపి ఇదే..ఎలా చేయాలంటే






సీ ఫుడ్ ని ఇష్టపడేవాళ్లలో చాలామంది ఇష్టపడే వంటకం పీతల ఇగురు. దీని రుచి అమోఘం,అద్భుతం. మాటల్లో వర్ణించలేని టేస్ట్ దీనిది. పీత మాంసం తియ్యని రుచి, సుగంధ ద్రవ్యాల ఘాటు, చిక్కటి గ్రేవీ ఈ వంటకాన్ని ప్రత్యేకంగా నిలబెడతాయి. అన్నం, చపాతీతో ఇది తింటే చాలా బాగుంటుంది. కోటీశ్వరులు కూడా కక్కుర్తిపడి మరీ తినే పీతల ఇగురు ఇంట్లోనే ఎలా తయారుచేసుకోవాలి, దీని తయారీకి కావలసిన పదార్థాలు ఏంటో ఇక్కడ చూడండి.

పీతల ఇగురు తయారీకి కావలసిన పదార్థాలు పీతలు – 1 కేజీ చింతపండు రసం – 1/2 కప్పు నూనె – 4–5 టేబుల్ స్పూన్లు ఉప్పు – రుచికి తగినంత పసుపు – 1/2 టీ స్పూన్ కారం – 2–3 టీ స్పూన్లు ఉల్లిపాయలు – 2 పెద్దవి పచ్చిమిర్చి – 3–4 కొత్తిమీర – కొద్దిగా కరివేపాకు – కొద్దిగా అల్లం వెల్లుల్లి పేస్ట్ – 2 టేబుల్ స్పూన్లు గరం మసాలా – 1 టీ స్పూన్ టమోటాలు – 2 మీడియం సైజు ధనియాల పొడి – 2 టీ స్పూన్లు జీలకర్ర పొడి – 1 టీ స్పూన్

పీతల ఇగురు తయారీ విధానం –ముందుగా ముందుగా పీతలను శుభ్రంగా కడిగి వాటి కాళ్లు, పెంకులను వేరు చేయండి. పెద్ద పీతలైతే వాటిని రెండు లేదా మూడు ముక్కలుగా కట్ చేసుకోండి.

–తర్వాత స్టవ్ మీద బాండీ పెట్టి ఆయిల్ వేడి చెయ్యాలి. నూనె వేడెక్కిన తర్వాత కరివేపాకు, పచ్చిమిర్చి,తరగిన ఉల్లిపాయలు వేసి అవి బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి. –తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు ఒక నిమిషం పాటు వేయించాక తరిగిన టమోటాలు వేసి మెత్తగా అయ్యే వరకు ఉడికించాలి. –ఇప్పుడు పసుపు, కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి వేసి బాగా కలపండి. మసాలాలు నూనెలో కొద్దిసేపు వేగనివ్వండి. –ఇప్పుడు అందులో శుభ్రం చేసుకున్న పీతల ముక్కలు వేసి మసాలాలు బాగా పట్టేలా కలపాలి. –ఇందులో రుచికి తగినంత ఉప్పు వేసి ఒకసారి కలపండి.

–తర్వాత చింతపండు రసం పోసి బాగా కలిపి మూత పెట్టేయాలి. 10–15 నిమిషాలు లేదా పీతలు పూర్తిగా ఉడికే వరకు మీడియం మంటమీద ఉడికించాలి. మధ్య మధ్యలో కలుపుతూ ఉండాలి. అవసరమైతే కొద్దిగా నీరు చేర్చవచ్చు. –గ్రేవీ చిక్కబడిన తర్వాత గరం మసాలా, తరిగిన కొత్తిమీర వేసి కలిపి ఒక నిమిషం ఉంచి స్టవ్ ఆఫ్ చేయండి. అంతే పీతల ఇగురు రెడీ. –వేడి వేడి పీతల ఇగురు అన్నం, రొట్టె లేదా చపాతీతో వడ్డించండి.

ఆరోగ్య ప్రయోజనాలు పీతలు రుచికరమైనవే కాకుండా అనేక పోషక విలువలను కలిగి ఉంటాయి. పీతలు అధిక మొత్తంలో ప్రోటీన్‌ను కలిగి ఉంటాయి. ఇది కండరాల నిర్మాణం, మరమ్మత్తుకు చాలా అవసరం. ఒక కప్పు ఉడికించిన పీత మాంసంలో దాదాపు 24 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. పీతలలో కొవ్వు శాతం చాలా తక్కువగా ఉంటుంది. ముఖ్యంగా సంతృప్త కొవ్వు తక్కువగా ఉండటం వల్ల ఇది గుండె ఆరోగ్యానికి మంచిది. పీతలలో ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, రక్తపోటును తగ్గించడానికి, శరీరంలో మంటను తగ్గించడానికి సహాయపడతాయి.

## ఈ బోండా ముందు మైసూర్ బోండా ఏమాత్రం పని చేయదు..

### – నోట్లో వేస్తే బ్లాస్టే,ఎలా చేసుకోవాలో తెలుసా?



ఈ ఎండాకాలంలో పిల్లలకు స్కూల్స్ లేకపోవడం వలన వారు ఎప్పుడూ ఎదో ఒక స్నాక్ తినడానికి అడుగుతూనే ఉంటారు. లేకపోతే ఏదైనా చాకోలెట్, ఐస్ క్రీం వంటివి కోరుకుంటుంటారు. ఇవి ఆరోగ్యానికి హాని చేయడంతో పాటు ఎక్కువ డబ్బు కూడా ఖర్చు చేయిస్తాయి. అందుకే తల్లిదండ్రులు వారికి స్నాక్స్ చేసి ఇవ్వడానికి ప్రయత్నిస్తుంటారు. అయితే ఇలాంటి సమయాల్లో రవ్వ బోండా ఒక అద్భుతమైన వంటకంగా చెప్పుకోవచ్చు. ఇది చాలా రుచికరంగా ఉంటుంది. టీ లేదా కాఫీతో కూడా ఈ బొండాను అద్దుకొని తినొచ్చు. ఈ బొండాను తయారు చేయడం కూడా చాలా సులభం. చిన్న చిన్న టిప్స్‌తో మరింత రుచికరంగా ఈ బొండాను మార్చుకోవచ్చు. ఈ స్టోరీలో ఈ రవ్వ బోండా ఎలా చేయాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? అనేది తెలుసుకుందాం రండి.

రవ్వ బొండా తయారీకి కావాల్సిన పదార్థాలు: ఉప్పు – రుచికి సరిపడా ఉప్మా రవ్వ – 2 కప్పులు మైదా – ¼ కప్పు బేకింగ్ సోడా – ¼ టీస్పూన్ ఉల్లిపాయలు – 2 పచ్చిమిరపకాయలు – 3 అల్లం – 1 చిన్న ముక్క కరివేపాకు – కొద్దిగా కొత్తిమీర తరుగు – 2 టీస్పూన్లు నీరు – తగినంత నూనె – వేయించడానికి బియ్యంపిండి – 2 స్పూన్లు పెరుగు – 1 కప్పు.

రవ్వ బొండా తయారీ విధానం: ఒక గిన్నెలో 2 కప్పులు ఉప్మా రవ్వ, 2 స్పూన్లు బియ్యంపిండి, ¼ కప్పు మైదా వేసి బాగా కలపండి. ఇందులో రుచికి సరిపడా ఉప్పు కూడా చేర్చండి. ఇప్పుడు ఆ పిండిని మొత్తాన్ని బాగా కలిపి పక్కన పెట్టుకోండి. ఇప్పుడు ఈ మిశ్రమంలో ఉల్లిపాయ తరుగు, పచ్చిమిరపకాయలు, అల్లం తరుగు, కరివేపాకు, కొత్తిమీర తరుగు జోడించండి. ఆ తరువాత వాటన్నిటినీ ఓసారి బాగా కలుపుకోండి. వీటిని వల్ల రవ్వ బొండా మరింత రుచికరంగా మారుతుంది.

ఇప్పుడు ఈ మిశ్రమంలో ¼ టీస్పూన్ బేకింగ్ సోడా వేసి బాగా కలపండి. ఇది బొండా బాగా ఉబ్బడానికి, పొరలు పొరలుగా రావడానికి సహాయపడుతుంది. అనంతరం ఈ మిశ్రమంలో 1 కప్పు పెరుగు, తగినంత నీరు వేసి బాగా కలిపి ఒక పేస్టు తయారుచేయండి. నీరులా కారకుండా కొంచెం గట్టిగా ఉండే విధంగా ఉండాలి. ఇప్పుడు స్టవ్‌పై ఒక గిన్నె పెట్టి, బోండాలు వేయించడానికి తగినంత నూనె వేడి చేయండి. నూనె క్రమంగా వేడి అయ్యాక, రవ్వ మిశ్రమాన్ని చిన్న బోండాలుగా బాగా చేసి, వేడి నూనెలో వేయించండి. బొండాలు బంగారు రంగులోకి మారినపుడు, వాటిని తీసుకుని ఒక పట్టికపై లేదా పేపర్ టవల్‌పై ఉంచాలి.

## సమ్మర్‌లో ఈ అట్లే తినాలి



మజ్జిగ చుక్క అట్లు తయారీకి కావలసిన పదార్థాలు –బియ్యం పిండి – 1 కప్పు –పుల్లటి మజ్జిగ – 1 1/2 కప్పులు –ఉల్లిపాయ – 1 చిన్నది –పచ్చిమిర్చి – 2–3 –అల్లం – 1/2 అంగుళం ముక్క –కొత్తిమీర – 2 టేబుల్ స్పూన్లు –జీలకర్ర – 1/2 టీస్పూన్ –ఉప్పు – రుచికి సరిపడా –నూనె లేదా నెయ్యి – అట్లు వేయించడానికి తగినంత.

మజ్జిగ చుక్క అట్లు తయారీ విధానం –ఒక పెద్ద గిన్నెలో బియ్యం పిండి వేయాలి. అందులో పుల్లటి మజ్జిగను కొద్ది కొద్దిగా వేస్తూ ఉండలు లేకుండా బాగా కలపాలి. పిండి మజ్జిగలో పూర్తిగా కలిసిపోయి దోస పిండి కంటే కొంచెం పలుచగా ఉండేలా చూసుకోవాలి. –ఇప్పుడు సన్నగా తరిగిన ఉల్లిపాయ, పచ్చిమిర్చి, తురిమిన అల్లం, తరిగిన కొత్తిమీర, జీలకర్ర వేసి బాగా కలపాలి. –రుచికి సరిపడా ఉప్పు వేసి మరొకసారి బాగా కలపాలి. పిండిని కనీసం 15–20 నిమిషాల పాటు నాననివ్వాలి. ఇలా నానబెట్టడం వల్ల అట్లు మరింత మెత్తగా వస్తాయి. –స్టవ్ మీద ఒక నాన్–స్టిక్ పెనం లేదా సాధారణ పెనం ఉంచి వేడి చేయాలి. పెనం వేడెక్కిన తర్వాత కొద్దిగా నూనె లేదా నెయ్యి వేసి పెనం అంతా స్ప్రెడ్ చేయాలి. –ఒక గరిటెడు పిండిని తీసుకొని వేడెక్కిన పెనం మీద గుండ్రంగా పలుచగా పోయాలి. –అట్టు అంచులు కొంచెం ఎండినట్లుగా కనిపించినప్పుడు దానిపై కొద్దిగా నూనె లేదా నెయ్యి వేయాలి. –అట్టు ఒకవైపు బంగారు రంగులోకి వచ్చాక దానిని జాగ్రత్తగా తిప్పి రెండోవైపు కూడా కాల్చాలి. రెండు వైపులా బాగా కాలి బంగారు రంగులోకి వచ్చాక పెనం నుండి తీసి ప్లేట్‌లో పెట్టుకోవాలి. –ఇలాగే మిగిలిన పిండితో కూడా అట్లను వేసుకొని వేడి వేడిగా చట్నీ లేదా సాంబార్‌తో సర్వ్ చేయాలి. కొబ్బరి చట్నీ, టమాటో చట్నీ లేదా అల్లం చట్నీతో ఈ అట్లు చాలా రుచిగా ఉంటాయి.

# సినిమా న్యూస్



## పవన్ ఉస్తాద్.. ఆ క్లబ్ లోకి చేరకపోయినట్లేనా?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ రీసెంట్ గా రిలీజ్ అవ్వగా.. ఆ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా గబ్బర్ సింగ్ మూవీ బ్లాక్ బస్టర్ తర్వాత దర్శకుడు హరీష్ శంకర్ తో మరోసారి పవన్ వర్క్ చేయడం అభిమానుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. అయితే ఆ అంచనాలకు తగ్గ ఫలితాన్ని ఉస్తాద్ బాక్సాఫీస్ వద్ద సాధించలేకపోయింది. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఆ చిత్రం ఓపెనింగ్స్ బాగానే సాధించినప్పటికీ, ఆ తర్వాత కలెక్షన్లు క్రమంగా తగ్గుముఖం పట్టాయి. ఇప్పుడు థియేటర్లలో రెండు వారాలు పూర్తయ్యేలోపు సినిమా రన్ దాదాపు ముగిసే పరిస్థితికి చేరుకుంది. కంటెంట్ పరంగా వీక్ గా ఉండటం, కథలో కొత్తదనం లేకపోవడం ప్రధాన కారణాలుగా అంతా చెబుతున్నారు. అయితే ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ కనీసం రూ.100 కోట్ల మార్క్ దాటుతుందనే అంచనాలు ఉన్నప్పటికీ, ఇప్పటివరకు సుమారు రూ.92 కోట్ల గ్రాస్ వసూళ్లకే పరిమితమైందని సమాచారం. ఆదివారం రోజు కేవలం రూ.1.03 కోట్ల నెట్ వసూళ్లు మాత్రమే నమోదు కావడం, సోమవారం నాటికి అవి మరింత పడిపోవడం గమనార్హం. ముఖ్యంగా అర్బన్ సెంటర్లు, మల్టీప్లెక్సుల్లో సినిమా ప్రభావం చాలా తక్కువగా కనిపించింది. అదే సమయంలో బాలీవుడ్ యాక్షన్ చిత్రం ధురంధర్: ది రివెంజ్ మూవీ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుండడం కూడా ఉస్తాద్ భగత్ సింగ్ కలెక్షన్లపై ప్రతికూల ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. అయితే పాత మాస్ ఫార్ములా సన్నివేశాలు ఎక్కువగా ఉండటంతో ప్రేక్షకులు ఆశించినంతగా స్పందించలేకపోయారు. హరీశ్ శంకర్ తన స్టైల్ లో మాస్ ఎలిమెంట్స్‌పై ఎక్కువ దృష్టి పెట్టినప్పటికీ, ప్రస్తుత ప్రేక్షకుల అభిరుచులకు తగ్గట్టు కంటెంట్ లేకపోవడం మైనస్ గా మారింది. ఫ్యాన్స్‌కు కొంతవరకు ఎంటర్టైన్మెంట్ ఇచ్చినా, సాధారణప్రేక్షకులను థియేటర్లకు రప్పించడంలో సినిమా విఫలమైందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించారు. శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటించారు. అలాగే పార్థిబన్, అశుతోష్ రాణా, నవాబ్ షా, గౌతమి, రాజీవ్ కనకాల, చమ్మక్ చంద్ర, పోసాని కృష్ణమురళి, రావు రమేష్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. సంగీతాన్ని దేవిశ్రీ ప్రసాద్ అందించగా, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ను తమన్ సమకూర్చారు. ఏదేమైనా భారీ అంచనాల మధ్య విడుదలైన ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. పవన్ కళ్యాణ్ రేంజ్ కు తగ్గ రికార్డులు నమోదు చేయడంలో విఫలమవడంతో, ఆ సినిమా రూ.100 కోట్ల క్లబ్ లో చేరుతుందా అన్న ఆశ నెరవేరినట్లు కనిపించడం లేదు. ఇకపై వచ్చే ప్రాజెక్టులతో పవన్ కళ్యాణ్ తిరిగి స్ట్రాంగ్ గా రీబౌండ్ అవుతారా అన్నది వేచి చూడాలి.

## నన్నెవ్వరూ ఆపలేరు.. ట్రోల్స్‌కు నిహారిక స్ట్రెయిట్ ఆన్సర్




మెగా ఫ్యామిలీ నుంచి యాంకర్‌గా ప్రయాణం మొదలుపెట్టి, నేడు సక్సెస్‌ఫుల్ నిర్మాతగా రాణిస్తున్నారు నిహారిక కొణిదెల. తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై విభిన్నమైన కథలను తెరకెక్కిస్తూ తనదైన ముద్ర వేస్తున్నారు. అయితే, ఆమె తీసుకునే ప్రతి నిర్ణయంపై ఇండస్ట్రీలో ఏదో ఒక విమర్శ వినిపిస్తూనే ఉంది. తాజాగా తను నిర్మించిన 'రాకాస' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో ఈ విమర్శలపై నిహారిక చాలా ఘాటుగా స్పందించారు. నెటిజన్లను ఆకట్టుకుంటున్న ఆ ఆసక్తికర విశేషాలు ఇప్పుడు చూద్దాం.. నిహారిక కొణిదెల నిర్మాతగా మారినప్పటి నుండి ఆమె అడుగులను ఎవరో ఒకరు ప్రశ్నిస్తూనే ఉన్నారు. 'రాకాస' ఈవెంట్‌లో ఆమె మాట్లాడుతూ తన ఆవేదనను, ధైర్యాన్ని ఒకేసారి బయటపెట్టారు. "నేను 'కమిటీ కుర్రాళ్ళు' చేసినప్పుడు 15 మంది కొత్తవాళ్లను ఎందుకు పరిచయం చేస్తున్నావు? తలనొప్పులు ఎందుకు? అని అడిగారు. తీరా అది హిట్ అయ్యాక, ఇప్పుడు విజువల్ ఎఫెక్ట్స్‌తో 'రాకాస' తీస్తుంటే.. మళ్ళీ పాత తరహా సినిమాలే చేయొచ్చు కదా అని అడుగుతున్నారు. నేనేం చేసినా నన్ను అనేవాళ్లు ఉంటారు, కానీ నేను నమ్మిన పని చేస్తూనే ఉంటా" అని గట్టిగా చెప్పారు. నిహారిక తన తదుపరి భారీ ప్రాజెక్ట్‌ను అన్నయ్య వరుణ్ తేజ్‌తో 'బరి' అనే పేరుతో నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై కూడా విమర్శలు వస్తున్నాయని ఆమె వెల్లడించారు. "చిన్నవాళ్లతో సినిమాలు చేయొచ్చు కదా, అప్పుడే అంత పెద్ద ప్రాజెక్ట్ ఎందుకు? ఫ్యామిలీ వాళ్లతో ఎందుకు చేస్తున్నావు?" అని కొందరు ప్రశ్నిస్తున్నారట. ఇక ఇలా ప్రతి విషయంలోనూ ఎదురవుతున్న అడ్డంకులను పక్కన పెట్టి, నిర్మాతగా తనకున్న విజన్‌తో ముందుకు సాగుతానని, ఎవరికీ భయపడే ప్రసక్తి లేదని ఆమె స్పష్టం చేశారు. ఇక సంగీత్ శోభన్, నయన్ సారిక ప్రధాన పాత్రల్లో నటించిన 'రాకాస' చిత్రం ఏప్రిల్ 3న థియేటర్లలోకి రానుంది. ఇది ఒక హారర్ కామెడీ విజువల్ వండర్‌గా తెరకెక్కింది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, సాంగ్స్ ప్రేక్షకుల్లో మంచి అంచనాలను పెంచాయి. విభిన్నమైన కథాంశాలను ఎంచుకోవడంలో నిహారికకు ఉన్న అభిరుచిని ఈ సినిమా మరోసారి నిరూపిస్తుందని చిత్ర యూనిట్ ధీమాగా ఉంది. ఇక విమర్శలను పక్కన పెట్టి కంటెంట్‌పై దృష్టి పెట్టే నిహారిక స్టైల్ ఈ సినిమాతో మరో విజయాన్ని అందుకుంటుందో లేదో చూడాలి. నిహారిక కొణిదెల కేవలం మెగా ఫ్యామిలీ ట్యాగ్‌తోనే కాకుండా, తన సొంత కష్టంతో నిర్మాతగా ఎదిగేందుకు ప్రయత్నిస్తున్నారు. యూట్యూబ్, ఓటీటీ నుంచి మొదలై నేడు భారీ బడ్జెట్ సినిమాల వరకు ఆమె ప్రయాణం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం. విమర్శకులు ఎన్ని మాటలన్నా, తన పని తాను చేసుకుంటూ పోతానన్న ఆమె క్లారిటీ చూస్తుంటే, భవిష్యత్తులో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ మరిన్ని సంచలనాలు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. 'రాకాస' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో మరికొన్ని రోజుల్లో తేలిపోనుంది..

## భార్య కోసం భలే ప్లాన్ చేసిన దళపతి విజయ్?



కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ టీవీకే పార్టీని స్థాపించి తమిళనాడు రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఏప్రిల్‌లో జరగనున్న ఎన్నికల్లో భారీ స్థాయిలో బరిలోకి దిగుతున్నారు. తమిళనాట తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదిగే అవకాశం ఉండటంతో రానున్న రోజుల్లో విజయ్ కింగ్ మేకర్ అవుతాడని, తమిళ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తాడని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్న వేళ విజయ్ వైఫ్ సంగీత విడాకులు కోరుతే కోర్డు మెట్లెక్కడం సంచలనంగా మారింది. చెన్నై సమీపంలోని చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టులో సంగీత విడాకులు కోరుతూ పిటీషన్ దాఖలు చేయడంతో తమిళ రాజకీయాలు రసవత్తర మలుపు తిరిగాయి. అంతే కాకుండా విడాకులు కేసు విచారణ పూర్తయ్యే వరకు తనని విజయ్ నివాసంలోనే ఉండేలా అనుమతి ఇవ్వాలని మరో పిటీషన్ దాఖలు చేయడం చర్చనీయాంశంగా మారింది. దీంతో సంగీత విడాకుల కేసుని ఆయుధంగా చేసుకుని విజయ్‌ని ఇరుకున పెట్టేందుకు అధికార, ప్రతి పక్షాలు విమర్శలు గుప్పించడం మొదలు పెట్టిన విషయం తెలిసిందే. దీనికి తోడు విజయ్ నటించిన చివరి సినిమా -జన నాయగన్- సెన్సార్ వివాదంలో చిక్కుకుని ఇప్పటికీ రిలీజ్‌కు నోచుకోవడం లేదు. దీనికి తోడు త్రిషతో సంబంధాలు అంటూ రాష్ట్ర బీజేపీ నాయకుడు విమర్శలు చేయడం, ఆ విమర్శలకు బలాన్ని చేకూరుస్తూ విజయ్, త్రిష కలిసి చెన్నైలో జరిగిన ఓ నిర్మాత తనయుడి పెళ్లి రిసెప్షన్ వేడుకకు హాజరు కావడం తీవ్ర విమర్శలకు దారితీసింది. దీనిపై ఇండస్ట్రీ వర్గాలే బాహాటంగా విమర్శలకు దిగడం తెలిసిందే. ఇదిలా ఉంటే తన నుంచి విడాకులు కోరిన భార్య సంగీత కోసం భరణం కింద, తనకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు తలెత్తొద్దని విజయ్ పక్కాగా ప్లాన్ చేసినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్‌ల మీద నెలకు రూ.49 లక్షలు వడ్డీ ఆమె చేతికి అందేలా విజయ్ ప్లాన్ చేశాడట. ఇండియన్ బ్యాంక్‌లో ఆమె పేరు మీద రూ.25 కోట్లు ఎఫ్‌డీ చేశాడట. అంతే కాకుండా రూ.40 కోట్లు యాక్సిస్ బ్యాంక్‌లో ఎఫ్‌డీ,హెచ్‌డీ ఎఫ్‌సీ బ్యాంక్‌లో రూ.20 కోట్ల ఎఫ్‌డీ చేయించాడట. అంతే కాకుండా సంగీతకు 391 సవరల బంగారం ఇచ్చేశాడట. ఇంత పక్కాగా సంగీత కోసం విజయ్ ప్లాన్ చేశాడని నెట్టింట ప్రచారం జరుగుతోంది. ఓవరాల్‌గా రూ.134 కోట్లు, 391 సవరల బంగారం భరణం కింద విజయ్ సంగీతకు ఇచ్చేశాడని కోలీవుడ్ టాక్. ఇదిలా ఉంటే ఇటీవల విజయ్ తన భార్యకు భరణం కింద రూ.200 కోట్లకు మించి ఇవ్వబోతున్నాడని, ఇప్పటికే దీనికి సంబంధించిన సెటిల్మెంట్ జరిగిందని ప్రచారం జరిగింది. ఆ ప్రచారాకి బ్రేక్ ఇస్తూ విజయ్ భార్య సంగీత విడాకుల కోసం చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టుని సంప్రదించి కేసు ఫైల్ చేయించడంతో అదంతా ప్రచారమేనని తేలిపోయింది. తాజాగా వైరల్ అవుతున్న వార్తల్లోనూ నిజమెంతన్నది తెలియాలంటే విడాకులకు సంబంధించిన ఫైనల్ హియరింగ్ పూర్తి కావాల్సిందే అనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి.

## అరుదైన వినికిడి సమస్యతో బాధపడుతోన్న ప్రఖ్యాత గాయని!



సంగీత ప్రపంచంలో మధురమైన గాత్రంతో కొన్ని దశాబ్దాలుగా కోట్లాది మందిని అలరించిన దిగ్గజ గాయని అల్కా యాగ్నిక్. ప్రస్తుతం ఆమె క్లిష్టమైన ఆరోగ్య సమస్యను ఎదుర్కొంటున్నారు. గత కొంతకాలంగా ఆల్కా యాగ్నిక్ ఒక అరుదైన వినికిడి రుగ్మతతో పోరాడుతున్నట్లు స్వయంగా వెల్లడించారు. అకస్మాత్తుగా తలెత్తిన ఆరోగ్య సమస్య కారణంగా ఆల్కా తన సంగీత ప్రయాణానికి తాత్కాలికంగా విరామం ప్రకటించారు. అల్కా యాగ్నిక్ ఎదుర్కొంటున్న ఈ సమస్యను వైద్య భాషలో -సెన్సోరీన్యూరల్ నర్వ్ హియరింగ్ లాస్‌అని పిలుస్తారు. విమాన ప్రయాణం ముగించుకుని బయటకు వస్తోన్న సమయంలో ఆమెకు అకస్మాత్తుగా వినిపించకుండా పోయింది. తొలుత సాధారణ సమస్య అనుకు న్నప్పటికీ వైద్య పరీక్షల అనంతరం ఇదొక అరుదైన వైరల్ అటాక్ వల్ల కలిగిన వినికిడి లోపమని నిర్ధారణ అయింది. అప్పటి నుండి ఆల్కా ఇబ్బంది పడుతు న్నారు.అనారోగ్య కారణం వల్ల కొత్తగా ఎలాంటి పాటలు అంగీకరించడం లేదు. ఎంతో మంది సంగీత దర్శకులు ఇప్పటికీ పాటల కోసం సంప్రదిస్తున్నప్పటికీ ప్రస్తుత పరిస్థితిలో న్యాయం చేయలేననే ఉద్దేశంతో ఆమె వాటన్నింటినీ సున్నితంగా తిరస్కరిస్తున్నారు. వినికిడి లోపం అనేది ఒక గాయనిగా ఆమె వృత్తిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతు న్నప్పటికీ ఎంతో ధైర్యంతో ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఆరోగ్యపరంగా ఇన్ని ఇబ్బందులు ఉన్నా ఈ ఏడాది భారత ప్రభుత్వం ఆమెను ప్రతిష్టాత్మకమైన -పద్మ భూషణ్- పురస్కారంతో గౌరవించింది. ఈ గౌరవం ఆమెకు ఎంతో ఊరటని చ్చినప్పటికీ తన గాత్రం మళ్లీ ఎప్పుడు యథాస్థితికి చేరుకుంటుందా అని ఎదురు చూస్తున్నారు. చివరిగా 2024లో విడుదలైన -అమర్ సింగ్ చమ్కీలా- చిత్రంలోని -నరమ్ కాల్జా- పాటలో వినిపించింది. అదే ఆమె చివరి పాట. ఈ గ్యాప్ లో ఎన్నో అవకాశాలు వచ్చినా వదులుకున్నారు. దీంతో అల్కా యాగ్నిక్ త్వరగా కోలుకోవాలని యావత్ సంగీత ప్రపంచం కోరుకుంటోంది. అలాగే సంగీత ప్రియులకు ఓ విజ్ఞప్తి కూడా చేసారు. అతి పెద్ద శబ్దంతో కూడిన సంగీతం వినడం, నిరంతరం హెడ్‌ఫోన్స్ వాడటం వంటివి వినికిడి శక్తిపై ఎంతటి ప్రమాదాన్ని చూపుతాయో ఆమె తన అనుభవం ద్వారా హెచ్చరిక జారీ చేశారు.




Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma